జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 30 మార్చి 2026 పేజీలు : 14






2 లో..

## ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

# నల్గొండ మహా నగర అభివృద్ధికి 281.46 కోట్లు బడ్జెట్

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండ మార్చి 29 (ప్రజా జ్యోతి)**

నల్గొండ నగర అభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్న మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన దూరదృష్టిని నిరూపించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన భారీ రూ. 281.46 కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టి, నగరానికి అభివృద్ధి దిశగా స్పష్టమైన మార్గరేఖను రూపొందించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి బడ్జెట్ 281.46 కోట్ల రూపాయలతో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టడంతో బడ్జెట్ సమావేశంలో కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో సమావేశం మేయర్ అధ్యక్షతన నిర్వహించారు.



వార్త 8లో



2 లో..

## ఎమ్మెల్యేలు లేకుంటే మంత్రులు సీఎం ఉంటారా...!

నిధులన్నీ సీఎం, మంత్రుల నియోజకవర్గాలకేనా..!
సీఎం మంత్రుల చుట్టూ ఎమ్మెల్యేలు తిరిగి నిధులు అడుక్కోవాలా..?
డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పూర్తిచేసి మునుగోడు దేవరకొండ లకు సాగునీరు ఇవ్వాలి
అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి సమానంగా నిధులు ఎందుకు ఇవ్వడం లేదు
నన్ను ఎన్నుకున్న మునుగోడు ప్రజలు నన్ను నిలదీస్తున్నారు
మునుగోడు అభివృద్ధి చేయకుంటే ఎమ్మెల్యేగా ఉన్నా వృధానే..
అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ప్రారంభించిన- దోనాల శ్రీనివాస్ రెడ్డి

### విలువలతో కూడిన విద్యా అందిచడం ఈ బ్యాచ్ ముఖ్య ఉద్దేశం

**నల్గొండ మార్చి 29 (ప్రజా జ్యోతి)**

ఎస్ ఆర్ ప్రైమ్ స్కూల్ కరికులం తో ఫోకస్ బ్రాంచ్ నల్గొండ పట్టణంలోని రామగిరి పద్మజ్యోతి కాంప్లెక్స్ లో ఆదివారం విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ఫోకస్ బ్రాంచ్ ని ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్ఆర్ జోనల్ ఇన్చార్జ్ దోనాల శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. నల్గొండ పట్టణంతో పాటు ఇతర జిల్లాల నలుమూలల నుండి వేల సంఖ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కు ఏర్పాటు చేసిన...మిగతా 2లో



## గట్లమల్లేపల్లిలో వైభవంగా సీతారామ రథోత్సవం

**నాంపల్లి, మార్చి ,29(ప్రజా జ్యోతి)**

:మండలంలోని గట్లమల్లేపల్లి లో సీతారాముల రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారికి శాస్త్రోక్తంగా యజ్ఞ హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంతిపూలతో ముస్తాబు చేసిన రథాన్ని భక్తులు జైశ్రీరామ్ నామస్మరణతో చిన్నారులు, యువత, పెద్దలు లాగారు. ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పోలీసులు బందోబస్తు నడుమ రథోత్సవం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గం, ప్రజలు పాల్గొన్నారు.



# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### తెలుగు ప్రజల ఉన్నంతకాలం తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో ఉంటుంది

### తెలుగుదేశం పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

**కోదాడ టౌన్,మార్చి 29 (ప్రజా జ్యోతి):**

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు నాగు బండి రామ్మూర్తి నగర్ నుంచి తరలి వెళ్లి ఖమ్మం క్రాస్ రోడ్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కోదాడ పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేసుకొని పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు జరుగుతున్న అన్యాయంతోనే నాడు అన్న ఎన్టీఆర్ పార్టీని స్థాపించి అతి తక్కువ సమయంలోనే అధికారంలోకి తీసుకువచ్చి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిర





స్థాయిగా నిలిచిపోయారన్నారు. రాజ్యాధికారంలో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేసి తెలుగు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారిందన్నారు. టిడిపి తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. తెలంగాణలో రానున్న రోజుల్లో పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయమన్నారు. భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం



నెలకొన్నది. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి బయ్యా నారాయణ, కొల్లు నరసయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు గుళ్ళపల్లి సురేష్, జనపనేని కృష్ణ రావు , గురవయ్య, కట్టా సతీష్, కొల్లు సత్య నారాయణ, కోడె వాసు, చాపల శ్రీను, నాగేశ్వరరావు, కోటిరెడ్డి, శోభన్, సర్పంచులు చల్లా గురవయ్య, ఉమా పిచ్చయ్య, వేమూరి సతీష్, ఏటుకూరి సురేష్, నరేష్ రెడ్డి, రేవంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేలు లేకుంటే మంత్రులు సీఎం ఉంటారా...!

### నిధులన్నీ సీఎం, మంత్రుల నియోజకవర్గాలకేనా..!

### సీఎం మంత్రుల చుట్టూ ఎమ్మెల్యేలు తిరిగి నిధులు అడుక్కోవాలా..?

### డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు పూర్తిచేసి మునుగోడు దేవరకొండ లకు సాగునీరు ఇవ్వాలి

### అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి సమానంగా నిధులు ఎందుకు ఇవ్వడం లేదు

### నన్ను ఎన్నుకున్న మునుగోడు ప్రజలు నన్ను నిలదీస్తున్నారు

### మునుగోడు అభివృద్ధి చేయకుంటే ఎమ్మెల్యేగా ఉన్నా వృధానే..

### అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీసిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం,

మార్చి 29, (ప్రజాజ్యోతి) : ఎమ్మెల్యేలు లేకుండా మంత్రులు సీఎం ప్రభుత్వం ఉంటుందా అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నిధులన్నీ ముఖ్యమంత్రి, మంత్రుల నియోజకవర్గాలకే కేటాయిస్తే మిగతా నియోజకవర్గాల పరిస్థితి ఏంటి అని నిలదీశారు. నిధుల కోసం ముఖ్యమంత్రి మంత్రుల చుట్టూ ఎమ్మెల్యేలు తిరిగి అడుక్కోవాలా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలను ప్రభుత్వం సమానంగా అభివృద్ధి చేయడానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయాలని, అనుబంధ కాలువలు లిఫ్టులు పూర్తిచేసి వెనుకబడిన మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించాలని రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్ళు గడిచినా మునుగోడు అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదని నిలదీశారు. సీఎం తనకు ఓటు వేసిన కొడంగల్ కు, మంత్రులు తమ నియోజకవర్గాలకు నిధులు కేటాయిస్తున్నట్లు చెబుతున్నారని మరి తనకు ఓటు వేసి గెలిపించిన మునుగోడు ప్రజలు కూడా నన్ను నిలదీస్తున్నారని అసెంబ్లీ సాక్షిగా రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఆదివారం అసెంబ్లీలో రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సాగునీరు రోడ్ల అభివృద్ధికి తన ప్రాంతానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. మూడేళ్లలో గత ప్రభుత్వం కాలేశ్వరం ప్రాజెక్టు ను నిర్మించిందని, 30 ఏళ్లయిన డిండి లిఫ్ట్ ఇరిగేషన్, అనుబంధ ప్రాజెక్టులు కాలువలు పూర్తి కావడం లేదని స్పష్టం చేశారు. ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క ప్రతి స్కీమును ఖమ్మం జిల్లాలోనే ప్రారంభిస్తున్నారని, నీటిపారుదల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తన ప్రాంతంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడానికి లిఫ్టులు కాలువలు ఏర్పాటు చేశాడని గుర్తు చేశారు. అన్ని నియోజకవర్గాలకు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు. ఇటీవల ప్రభుత్వం నూతనంగా చేపడుతున్న హ్యాము రోడ్లను ప్రమాదాలు జరగకుండా నూతన వరవడితో మూలమలుపులు లేకుండా నిర్మించాలని రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి అసెంబ్లీ సాక్షిగా సూచించారు.

# విజ్ఞాన్ జ్యోతి హై స్కూల్ ప్రారంభించిన- దోనాల శ్రీనివాస్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సమావేశం లో ఎస్ ఆర్ జోనల్ ఇంచార్జ్ ధోనాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రానున్న కాలంలో విద్యావ్యవస్థ బలోపేతం లో భాగంగా ప్రతి విద్యార్థి నాయకత్వం మరియు పోటీ పరీక్షలకు సన్నద్ధం కావడానికి అవసరమైన అన్ని విధానాలను విద్యార్థులకు సమకూర్చి విలువల తో కూడిన విద్యా అందిచడం ఫోకస్ బ్యాచ్ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తు లో ఉన్న విద్యా వ్యవస్థ పోటీని దృష్టిలో ఉంచుకొని ఇప్పుడు నూతనంగా మన నల్లగొండలో ఫోకస్ విద్యా సంస్థను ప్రారంభించి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించడం తో పాటు విద్యార్థులలో మేధాశక్తిని మెరుగుపరిచేందుకు ఫోకస్ కరిక్యులం బోధన ఎంతో అవసరం ఉంటుందని తెలిపారు. నల్గొండ పట్టణంలో మొట్టమొదటగా జేఈఈ, మెయిన్స్, అడ్వాన్స్, మరియు నీట్ పరీక్ష లలో వున్నత్ స్థాయిలో శిక్షణ ఇచ్చి పోటీ పరీక్షలలో నల్గొండ విద్యార్థులని ముందు వరుసలో నిలబెట్టే విధంగా ఎస్ ఆర్ కరికులం విజ్ఞాన్ జ్యోతి ఫోకస్ హై స్కూల్ ఉంటుందని ఎస్ ఆర్ ఇన్చార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ విద్యాసంస్థల ఛైర్మెన్. ఎనగందుల వరదారెడ్డి ,డైరెక్టర్ సంతోష్ రెడ్డి ,సీ ఈ ఓ సురేందర్ రెడ్డి లు నల్గొండలో నూతన ఫోకస్ బ్రాంచ్ హై స్కూల్ ఏర్పాటు కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మజ్యోతి కాంప్లెక్స్ చైర్మన్ మీరిలా యాదగిరి తో పాటు ఎస్ ఆర్ కాలేజ్ స్కూల్ ప్రిన్సిపల్స్ , ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



# 50 కిలోల బియ్యం పంపిణీ



ఆలేరు మార్చి 29 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలూరు మండలం మంతపురి గ్రామానికి చెందిన కోనూరు బాలయ్య గ్యార అంజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత హాజరై ఆదివారం పరామర్శించి ఒక్కొక్క కుటుంబానికి 50 కిలోలు బియ్యం అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రశేఖర్ సర్పంచ్ సతీష్ రెడ్డి ,వార్డు మెంబర్ మధు, స్వామి, సతీష్, సోములు, సిద్దులు ,బిక్షపతి ,మధు, సత్తయ్య ,సోమేశ్వర్, రావ్చందర్ ,నర్సింలు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ నిర్మానానికి భూమిపూజ

ఆలేరు మార్చి 29 ప్రజా జ్యోతి.

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ఇక్కుర్తిలో శ్ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ సామ్రాట్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చ్ఛత్రపతి శివాజీ మహారాజ్ గొప్పతనం ఛత్రపతి శివాజీ మహారాజు భారత చరిత్రలో అత్యంత ప్రతిభావంతుడైన,ధైర్యసాహసాల రాజుగా నిలిచారనీ అన్నారు. ఆయన గొప్పతనం హిందవి స్వరాజ్య స్థాపన శివాజీ మహారాజు "హిందు స్వరాజ్యం" అనే స్వప్నంతో ప్రజల ఆధారిత రాజ్యాన్ని నిర్మించారనీ తెలిపారు.గెరిల్లా యుద్ధ వ్యూహం ఆయన "గణిమి కవా" అనే గెరిల్లా యుద్ధ పద్ధతితో శత్రువులను మట్టికరిపించారనీ గుర్తు చేశారు. సమర్ధ పరిపాలన అష్టప్రధాన మండలి ఏర్పాటు చేసి వ్యవస్థీకృత పాలన సాగించారనీ చెప్పారు.ఆదాయ, న్యాయ, సైనిక వ్యవస్థలను క్రమబద్ధం చేశారనీ, సైనిక శక్తి, నౌకాదళం భూసేనతో పాటు శక్తివంతమైన నౌకాదళాన్ని ఏర్పాటు చేసి సముద్ర రక్షణకు ప్రాధాన్యం ఇచ్చారు అనీ వెల్లడించారు.మహిళలకు గౌరవం యుద్ధాల్లో పట్టుబడిన మహిళలను గౌరవంతో పంపించడం వంటి నిర్ణయాలతో మహిళా గౌరవాన్ని కాపాడారు అని అన్నారు. మత సామరస్యం అన్ని మతాలను గౌరవించి, ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించారని వివరించారు .శివాజీ మహారాజు ధైర్యం, న్యాయం, దేశభక్తి, ప్రజాస్వామ్య భావాలు ఆయనను యుగయుగాలపాటు స్ఫూర్తిదాయకుడిగా నిలబెట్టాయి. ఆయన జీవితం నాయకత్వం, స్వాభిమానం, దేశసేవకు ప్రతీకగా



నిలుస్తుందని అన్నారు.ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు.విగ్రహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి గ్రామానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని తెలిపారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందుల చిరంజీవి, చిరుబోయిన మల్కయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వార్డ్ సభ్యులు చిరుబోయిన నర్సింహులు, కందుల రమేష్ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రేమ మాయలో యువత... కన్నీళ్లలో తల్లిదండ్రులు

భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (ప్రజాజ్యోతి):

నేటి సమాజంలో ఒక నిశ్శబ్ద విషాదం మెల్లగా పెరుగుతోంది. అది యుద్ధం కాదు, ప్రకృతి విపత్తు కాదు... కానీ అనేక కుటుంబాల హృదయాలను ముక్కలుగా చేస్తున్న ఒక భావోద్వేగ తుఫాను "ప్రేమ" పేరుతో తీసుకుంటున్న ఆలోచనలేని నిర్ణయాలు. చిన్న వయసులోనే "నువ్వే నా ప్రపంచం" అనే మాటలతో ప్రారంభమయ్యే పరిచయాలు, కొద్ది రోజుల్లోనే జీవితాంతం నిర్ణయాలుగా మారుతున్నాయి. ఆ క్షణంలో అది ఎంతో గొప్పగా, పవిత్రంగా అనిపించినా... కాలం గడిచేకొద్దీ ఆ నిర్ణయాల వెనుక ఉన్న భారాన్ని యువత భరించలేక తడబడుతున్నారు.

ప్రేమ పేరుతో వాయివరుసలు మరిచి, కన్నవారి కలలను తుడిచి, యువజంటలు తల్లిదండ్రులకు తెలియకుండా ఇంటిని విడిచి వెళ్లిపోవడం ఇటీవలి కాలంలో ఎక్కువగా కనిపిస్తున్న పరిణామం. మొదట్లో స్వేచ్ఛ అనే మధురమైన మాయలో జీవితం ఎంతో సులభంగా అనిపిస్తుంది. కానీ ఆ మధురం ఎక్కువ కాలం నిలవదు.

డబ్బుల కోసం తంటాలు... ఉద్యోగాల కోసం తిరుగుడు... ఒకరిపై ఒకరికి పెరుగుతున్న అనుమానాలు... చిన్న మాటలు పెద్ద గొడవలుగా మారే పరిస్థితులు...

ప్రేమగా ప్రారంభమైన బంధం, క్రమంగా భారంగా మారుతుంది. ఇంతలో, తమ పిల్లల కోసం కళ్లలో వెలుగు పెట్టుకున్న తల్లిదండ్రుల జీవితాలు చీకటిలో మునిగిపోతాయి.

"నా బిడ్డ ఎక్కడుంది?" అని ప్రతి రోజు తలుపు వైపు ఎదురు చూసే తల్లి...

"నేను చేసిన కష్టం అంతా వృథా అయిపోయిందా?" అని నిశ్శబ్దంగా బాధపడే తండ్రి...

వారి కన్నీళ్లు బయటికి కనిపించకపోయినా, ప్రతి చుక్కలో ఒక జీవిత కథ దాగి ఉంటుంది. నిపుణులు చెబుతున్నది ఒకటే --- ప్రేమ తప్పు కాదు. కానీ అవగాహన లేకుండా తీసుకున్న ప్రేమ నిర్ణయాలే ప్రమాదకరం. సోషల్ మీడియా చూపిస్తున్న కలల ప్రపంచం, సినిమాలు చూపిస్తున్న అతిశయ ప్రేమ కథలు యువతను వాస్తవానికి దూరం చేస్తున్నాయి. జీవితం అనేది కేవలం భావోద్వేగం కాదు --- అది బాధ్యత, స్థిరత్వం, పరిపక్వతల సమ్మేళనం. ఒక క్షణిక భావోద్వేగం కోసం జీవితాన్ని పణంగా పెట్టకూడదు.

ప్రేమ నిజంగా గొప్పదే... కానీ అది తల్లిదండ్రుల ప్రేమలా నిలబెట్టేలా ఉండాలి. అది ఎదగడానికి సహాయపడాలి,




కూల్చివేయడానికి కాదు. యువత తమ కలలను, తల్లిదండ్రుల ఆశలను, తమ భవిష్యత్తును కాపాడుకుంటూ ముందుకు సాగితేనే నిజమైన విజయాన్ని అందుకుంటారు. లేకపోతే... ఒక చిన్న తప్పు నిర్ణయం... మొత్తం కుటుంబాన్ని జీవితాంతం బాధలో ముంచెత్తుతుంది. యువతరమా... మేల్కొనండి. ఆలోచించండి. మీ నిర్ణయం మీకే కాదు, మీ కుటుంబానికి కూడా భవిష్యత్తు నిర్ణయిస్తుంది.

# ముత్తిరెడ్డి గూడెంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి కమిటీ ఏర్పాటు



ఆలేరు మార్చి 29 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలో మూతిరెడ్డి గూడెం గ్రామంలో డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహ నిర్మాణం కోసం గ్రామ పెద్దలు, యువత ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేయడమైనది.ఈ కమిటీకి అధ్యక్షుడిగా ఉప సర్పంచ్ మంచాల వెంకన్నను ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా దేవరాజు పోచయ్య, గంధమల్ల పాండు, కడమంచి బాలనర్సింహ్మ, నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా పన్నీరు భరత్, మంచాల మత్స్యగిరి వ్యవహరించనున్నారు. కార్యదర్శులు,ఆడెపు మహేందర్, ఆడెపు నరేష్, దేవరాజు మహేందర్ బాధ్యతలు చేపట్టగా, కోశాధికారిగా మంచాల సత్యనారాయణలను నియమించారు. కార్యవర్గ సభ్యులుగా గంధమల్ల ఉప్పలయ్య, ఆడెపు ఉపేందర్, మంచాల సుదర్శన్, దేవరాజు సిద్దిరాములు, ఆడెపు శ్రీకాంత్, ఆడెపు స్వామి, చిట్టిగల్ల మహేందర్, కళ్లెం సుధాకర్, మంచాల సన్నీ కుమార్. గౌరవ సలహాదారులుగా ఆడెపు శ్రీనివాస్, గుజ్జుక మల్లేష్, గంధమల్ల నర్సింహ్మ, ఆడెపు సోములు, గుర్రాల నాగరాజు ముదిరాజ్ నియమించబడ్డారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ గ్రామంలో త్వరలోనే అంబేద్కర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ఆయన ఆశయాలను గ్రామ ప్రజల్లో విస్తరింపజేయడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హైకోర్టు అడ్వకేట్ చలకాని వెంకట్ యాదవ్ ని సన్మానించిన ప్రేమ సేవా సదనం సభ్యులు

ఆలేరు మార్చి 29 ప్రజా జ్యోతి

హైకోర్టు అడ్వకేట్, హైకోర్టు మాజీ ప్రభుత్వ ప్లీడర్,సీనియర్ న్యాయవాది,పేదల పక్షపాతి, న్యాయం కోసం కొట్లాడే ప్రజల మనిషి,చలకాని వెంకట్ యాదవ్ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవ సంస్థ,ఆలేరు ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం కలుసుకొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని, తన సేవా ని రతిని చాటుకుంటూ న్యాయాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రేమ సేవా సదనం ఫౌండర్, ఆలేరు మాజీ సర్పంచ్, ఆకవరం మోహన్ రావు, డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షిద్ పాషా, దూడం మధు, చెక్క పరశురాములు తదితరులున్నారు.



# డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులు సత్వరమే పూర్తి చేయాలి

### సీపీఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



నాంపల్లి, మార్చి,29(ప్రజా జ్యోతి):డిండి ఎత్తిపోతల పథకం ప్రభుత్వం సత్వరమే పూర్తి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సీపీఐ పార్టీ మండల కౌన్సిల్ సమావేశం పార్టీ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళికృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేసి, ప్రాజెక్టు పనులు సమాంతరంగా కెనాల్ తీసి దేవరకొండ,మునుగోడు నియోజకవర్గాల రైతులకు సాగునీరు అందించి, సస్యశ్యామలం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, ఆసరా పెన్షన్లు, అందించాలి. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో మండలంలోని రాందాస్ తండా గ్రామపంచాయతీ రాయి కుంట తండా ప్రజలు, మెగావత్ బీముడు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, వడ్త్యా బాలాజీ, మెగావత్ సందీప్,మెగావత్ పవణ్,మెగావత్ బీమా,కొర్ర మున్నా సీపీఐ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజయ్య చారి, మండల కార్యదర్శి సుదన బోయిన రమేష్, మండల సహాయ కార్యదర్శి నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, ఊరిపాక వెంకటయ్య, దండిగా వెంకటయ్య, నాయకులు గిరి స్వామి, బుషిపాక యాదయ్య, ఉప సర్పంచ్, అగ్గిరాజు, దామెర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మోతె లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**మోతె మార్చి 29 ( ప్రజా జ్యోతి ):**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మోతె మండల కేంద్రంలో ని టిడిపి పార్టీ జెండాను ఎగరవేసి రాష్ట్ర మాజీ ప్రచార కార్యదర్శి కోడె వాసుదేవరావు, టిడిపి నాయకులు కార్యకర్తలు ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేశారు. జెండా ఆవిష్కరణ అనంతరం కోడె వాసుదేవరావు మాట్లాడుతూ.. యుగపురుషుడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ తరతరాల తెలుగు వారి ఆకాంక్షలకు ప్రతిరూపం. పేదవారికి కూడు, గూడు, గుడ్డ ఇవ్వాలనే ఆయన సిద్ధాంతాన్ని సదా పాటిస్తున్నాం. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ. ఆవిర్భావ దినోత్సవం అంటే మన ఇంటి పండుగ. ఈ పండుగ సందర్భంగా ప్రతి కార్యకర్తకు పేరుపేరునా శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం.. డీజీఎం రమణా రెడ్డి

**కోదాడ టౌన్, మార్చి29 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని స్థానిక నారాయణ హైస్కూల్‌లో కాన్వొకేషన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీజీఎం రమణా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని క్రమశిక్షణ, కష్టపడి చదవడం ద్వారా జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నారాయణ విద్యాసంస్థలు నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలను కూడా బోధిస్తున్నాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెమెంటోలు అందజేసి అభినందించారు. పాఠశాల ఏజీఎం రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ హరిత




మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సమయపాలన అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్లు సభ, మహేశ్వరి, ఏఓ వీరారెడ్డి, డీన్ రమణయ్య, వైస్ ప్రిన్సిపల్ సలీమా, మీనాక్షి తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

# నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత డయాబెటిస్ క్యాంప్

నేరేడుచర్ల మార్చి 29 (ప్రజా జ్యోతి)నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి ఆధ్వర్యంలో పాత నేరేడుచర్ల రామాలయం వద్ద ఉచిత డయాబెటిస్ మరియు రక్త పోటుకు సంబంధించిన క్యాంపును డిస్టిక్ చైర్పర్సన్ బట్టు మధు క్లబ్బు పూర్వ కార్యదర్శి మున్సిపల్ కౌన్సిలర్ దొండపాటి అప్పిరెడ్డి ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని గురించి బట్టు మధు దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ నేరేడుచర్ల లయన్స్ క్లబ్ నిరంతరము సమాజ సేవలో భాగంగా ఉచిత డయాబెటిక్ పరీక్షలను నిర్వహిస్తుందని ఇట్టి క్యాంపులను ఉపయోగించుకోవాలని తెలియజేశారు ఆరోగ్యానికి సంబంధించిన సుమారు 75 మందికి ఉచిత డయాబెటిస్



మరియు రక్త పోటు పరీక్షలునిర్వహించడం జరిగింది. ఇట్టి ఉచిత పరీక్షలను క్లబ్ నిరంతరం హెల్త్ క్యాంపులను నిర్వహిస్తుందని ఇట్టి క్యాంపులను పేద ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ చల్లా ప్రభాకర్ రెడ్డి క్లబ్ కార్యదర్శి ఎస్ కే యూసుఫ్ క్లబ్ కోశాధికారి సరికొప్పుల నాగేశ్వరరావు క్లబ్ సభ్యులు మూలగుండ్ల వెంకటరెడ్డి చిలక రాజు శ్రీను బాలు ఆర్.ఎం.పి శ్రీకాంత్ పాత నేరేడుచర్ల గ్రామానికి చెందిన పోరెడ్డి బుచ్చిరెడ్డి ఎడవెల్లి నర్సిరెడ్డి పోరెడ్డి అమృతారెడ్డి పోరెడ్డి బాల్రెడ్డి నూకల సోమిరెడ్డి కోటయ్య కట్ట బాబు నవీన్ గ్రామానికి చెందిన అనేకమంది మహిళలు వృద్ధులు పాల్గొన్నారు

# ఘనంగా మట్టల ఆదివారం పండుగ

### క్రైస్తవ్యం మతం కాదు ఒక మార్గం

### బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్

### ఆర్చ్ బిషప్ మర్రికంటి పీస్ హై హిమ్ మోసెస్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):సూర్యాపేట పట్టణ కేంద్రం 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ – ప్రార్థన మందిరం లో బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఘనంగా మట్టల పండుగను బేతెస్థ ఖాసీంపేట, కాల్వపల్లి చర్చిలలో నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైస్తవులు భక్తి, శ్రద్ధలతో జరుపుకునే అత్యంత ప్రముఖమైన పండుగలో మట్టల ఆదివారం ఒకటి అనీ దీనిని పామ్ సండే అని కూడా అంటారనీ,శ్రమలకాలం (లెంట్ డేస్) లో దీనిని జరుపుకుంటారనీ అన్నారు. ఈత, ఖజ్జుర,తాటి ఆకులను విజయం, శాంతి,నిత్యజీవం కు సంకేతంగా భావిస్తారనీ యేసును రాజుగా కాకుండా ఆధ్యాత్మిక రక్షకుడిగా క్రైస్తవులు స్వీకరించిన రోజునే పామ్ సండే అంటారని తమ పాపాలను రక్షించడానికి యేసు క్రీస్తూ భూలోకమునకు వచ్చి చనిపోయి మళ్లీ తిరిగి లేచారనేది గుర్తు చేసుకుంటూ పామ్ సండేననీ సెలబ్రేట్ చేసుకుంటారనీ చర్చును ఈత మట్టలతో డెకరేట్ చేస్తారనీ,వీటిని పట్టుకుని ఊరేగిస్తూ యేసు క్రీస్తూ ప్రవచనాలు చెప్తూ పాటలు పాడతారనీ మట్టల ఆదివారం అనేది ఈస్టర్‌కు ముందు వచ్చే ఆదివారం,యేసుక్రీస్తు యెరూషలేములోకి విజయవంతంగా ప్రవేశించిన జ్ఞాపకార్థం క్రైస్తవులు జరుపుకునే పవిత్ర దినం ప్రజలు యేసును రాజుగా ఆహ్వానించిన సంఘటనకు ఇది ప్రతీక అనీ ఇది పరిశుద్ధ వారానికి ప్రారంభం మరియు లెంట్ కాలంలో ఆరవ ఆదివారం మట్టల ఆదివారం యేసు క్రీస్తూ గాడిద మీద యెరూషలేములోకి ప్రవేశించినప్పుడు,ప్రజలు తమ దుస్తులను,తాటి కొమ్మలను దారిలో పరిచి “హోసన్నా” అని నినాదాలు చేస్తూ ఊరేగింపులు జరుపుతూ చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్చ్ బిషప్ మర్రికంటి పీస్ హై హిమ్ మోసెస్,పాస్టర్ కొమ్ము హోసన్నా,కాల్వపల్లి సర్పంచ్ సంద్రపంగు వెంకన్న, బుడిగే నాగరాజు, పిల్లి నాగేశ్వర రావు, ఆదిమాళ్ళ బాబు,మామిడి యాకోబు,వల్లెపు సురేష్,కళింగరెడ్డి,మీసాల తీతు,ఉపేందర్, కుంచం వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధి మార్గాలు ఎంచుకోవాలి

## బాలాజీ మోడ్యులర్స్ నూతన షాపును ప్రారంభించిన చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ





**కోదాడ టౌన్ ,మార్చి29( ప్రజా జ్యోతి):**

యువత విద్యుత్ తో పాటు వ్యాపార రంగాలలో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకట రత్నం బాబు అన్నారు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి



మార్గాలను ఎంచుకొని పదిమంది నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని ఆమె అన్నారు ఆదివారం పట్టణంలో స్వామి అయ్యప్ప దేవాలయం ఎదురుగా నూతనంగా ఏర్పాటుచేసిన బాలాజీ మోడ్యులర్స్ షాపును నిర్వాహకులు రామిశెట్టి బాలాజీ నాయుడు దంపతులతో కలిసి ఆమె ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి యువత స్వయం ఉపాధి ద్వారా వ్యాపార మార్గాలను ఎన్నుకొని పదిమంది నిరుద్యోగ యువకులకు జీవన ఉపాధి కల్పించి వారి కాళ్లపై వారు నిలబడి సమాజంలో మంచి పేరు సంపాదించాలని ఆమె తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతి యువకులకు అండగా నిలబడి బ్యాంకుల ద్వారా పెద్ద ఎత్తున రుణాలు కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకొని వారి కాళ్లపై వారు నిలబడి పదిమందికి ఆదర్శంగా నిలవాలని అన్నారు అలాగే షాప్ నిర్వాహకులు రామిశెట్టి బాలాజీ నాయుడు మాట్లాడుతూ కోదాడ ప్రాంతంలో నూతనంగా గృహాలను నేర్పించే యజమానులకు మా వద్ద హెచ్ డి హెచ్ ఎం ఆర్ ప్లే వుడ్ తో వంటగది ,టీవీ ,యూనిట్ ఇండోర్స్ లో అందమైన మోడల్స్ లో తయారుచేసి తక్కువ ధరలకు అందిస్తామని తెలిపారు ఈ అవకాశాన్ని కోదాడ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చైతన్య నాయక్ కాంగ్రెస్ నాయకులు రావేళ్ళ కృష్ణారావు, లైటింగ్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ ,జాస్తి జయశంకర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా ఘనంగా మట్టల ఆదివారం పండుగ వేడుకలు.



**నడిగూడెం ,మార్చి 29 ,ప్రజా జ్యోతి:**

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో పలు చర్చిలలో మట్టల ఆదివారం పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. మట్టల ఆదివారం పండుగను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి,సెయింట్ జాన్ బిలివర్ ఈస్ట్రాన్ చర్చి ల ఆధ్వర్యంలో మట్టల ఆదివారం పండుగను పురస్కరించుకొని చర్చిలలో ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈత మట్టలకు రంగు రంగుల పూలను అలంకరించి గ్రామంలోని పురవీధులలో సంఘస్తులు ర్యాలీ నిర్వహిస్తూ ఏసుప్రభు కీర్తనలను ఆలపించారు. కార్యక్రమంలో పాస్టర్లు డాక్టర్ బి డి పి రవీందర్,గంద్రపు ముక్తేశ్వరరావు,ఫాస్టేట్ సెక్రటరీ బోరుగడ్డ థామస్, యామిని కర్ణాకర్ కౌన్సిల్ నెంబర్ గంటెపంగు సుదీప్, సుధ, సునీత, ఎమెలమ్మ, ఆనంద్,లక్కీ లక్ష్మణ్, సురేష్ మేరెమ్మ, రాములమ్మ,లక్ష్మి పాల్గొన్నారు.

## చేతి సంచితో ప్లాస్టిక్ నివారణ పై ఇంటింటి ప్రచారం

### చెట్ల ను నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

### 17వ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 17వ వార్డు చింతలచెరువు లో పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటుదాం ప్లాస్టిక్ నివారిద్దాం పర్యావరణంను కాపాడదాం అనే అంశంపై చేతి సంచి తో ఇంటింటి ప్రచారం నిర్వహించి వీధి ప్రజలకు ప్లాస్టిక్ నివారణ పై,మొక్కల పెంపకం పై అవగాహన కల్పించి ఇంటింటికి స్టిక్కర్ అంటించారు.ఈ సందర్భంగా గ్రీన్ క్లబ్ ట్రస్ట్ అధ్యక్షుడు ముప్పారపు నరేందర్ వార్డు కౌన్సిలర్ బైరబోయిన శ్రీదేవి శ్రీనివాస్ యాదవ్ లు మాట్లాడుతూ 17వ వార్డు చింతలచెరువు లో చేతి సంచితో ఇంటింటి ప్రచారం నిర్వహించి కాలుష్య నివారణ,ప్లాస్టిక్ వాడొద్దని చెప్పి,పర్యావరణం పై అవగాహన కల్పించి ప్లాస్టిక్ నివారించి చేతి సంచులను వాడి పర్యావరణాన్ని కాపాడుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తోటకిరణ్,అలేఖ్య,బొలిశెట్టి మధు,మిర్యాల వెంకటేశ్వర్లు,సోమ హేమమాలిని,మిట్టపల్లి సువర్ణ లక్ష్మి,యమా రజిని,తల్లాడ రామచంద్రయ్య, సోమ సురేష్, దేవరశెట్టి నాగరాజు, మంచాల శ్యామ్, అరుణ, సురేందర్, గుండా కిరణ్, వెంకట్,సంపత్, సతీష్ బాబు మామిడి శంకర్, బైరబోయిన సైదులు,పవన్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.



## రాచకొండను పర్యాటకంగా అభివృద్ధి చేయండి

### రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ ను కోరిన ఈ ఎల్ వి భాస్కర్



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 29, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం లోని రాచకొండలు పర్యాటకంగా అభివృద్ధి చేయాలని ఈ యల్ వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి కోరారు. ఆదివారం ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. రాజులేలిన రాచకొండ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందని కోరారు. నాటి రాజులు ఈ ప్రాంతంలో అనేక దేవాలయాలను, చెరువు కుంటలను, పురాతన కట్టడాలను నిర్మించాలని గుర్తు చేశారు. గుట్టల మధ్య భాగంలో విశాలమైన రాచకొండ ప్రాంతంలో రాచకొండ రాజధానిగా చేసుకొని అనేక కట్టడాలను నిర్మించాలని కొనియాడారు. దేవాలయాలను అభివృద్ధి చేస్తూ, అధునాతన రోప్ వేలు, స్కై వాకులు, రోడ్లు, నిర్మించాలని కోరారు. స్పందించిన పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ రాచకొండ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అభివృద్ధి చేయడానికి కావలసిన చర్యలను తీసుకుంటానని వివరించారు.

## సంఘ బలోపేతానికి కృషి చేయాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):ది సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సయ్యద్ గౌస్ పాషాను ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు గుడుగుంట్ల గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ది సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ సంఘ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజు,నసీర్ మాస్టర్,ఆర్టిస్ట్ భవాని,మనో,విష్ణు,కీర్తి సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# స్టెరిలైజేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలంటూ "మార్త" కుటుంబం వినతి......

## ఆలేరు ప్రజలు, రైతుల పక్షాన "సామాజిక చైతన్య వేదిక" పేరుతో బీర్లకు లేఖ.......

రాజాపేట మార్చి 29 (ప్రజా జ్యోతి ) రాజపేట మండల కేంద్రానికి చెందిన మార్త కవిత వెంకటేశం, జయశ్రీ జగదీష్ , సామాజిక చైతన్య వేదిక సభ్యులు ఆలేరు మండల ప్రజలు రైతుల పక్షాన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నారు.. లేఖ సారాంశం ఈ విధంగా ఉంది...... ఎందరో ప్రజలను, రైతులను ఇబ్బందులు పెడుతున్న కోతుల గురించి వాటి సంతాన నియంత్రణ కొరకు జిల్లాలో ఒక సంతాన నియంత్రణ దవాఖాన స్టెరిలైజేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఏకైక లక్ష్యంతో వున్నారు. ముత్తాతే కదా ఈ 'కోతి' వాటికి లేదు వావి వరసల 'స్మృతి' అందుకే దాటిపోయింది సంతానపు 'పరిమితి' అడ్డూ అదుపూ లేనిదే వాటి 'రీతి' కుంటుపడుతోందని, ప్రస్తుత ఆహార ఆర్థిక 'ప్రగతి' విసిగి వేసారిపోతుందన్నారు. మానవ 'జాతి' ఇక మనకు మిగిలేది దుర్ 'గతి' మేల్కోనకపోతే అంతా అధో'గతి' అన్నారు. ఇందుగలదు అందులేదని సందేహము వలదు అన్నట్టుగా ఈ మధ్య కాలములో ప్రతీ ఊరిలో కోతుల బెడద ఎక్కువగా ఉందని, వాటి స్వైర విహారము వలన సమస్త ప్రజానీకానికి ఎన్నో రకాలుగా ఇబ్బందులు కలుగుచున్నవని, ఏ మాత్రము మానవాళికి ఉపయోగపడక, చేటు తెచ్చే విధముగా, పంటలను, కూరగాయలను, పండ్లు మొక్కలను పాడు చేస్తూ, నానా భీభత్సము సృష్టిస్తున్న ఈ కోతులను నియంత్రించకపోతే మానవాళికి పెను ప్రమాదముగా మారే అవకాశము ఉన్నదని పేర్కొన్నారు. వ్యవసాయదారులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు అందరూ అలోచించి, తగు పరిష్కారము చూపవలసిన సమయము ఆసన్నమైనదని, ఏ మాత్రము ఆలస్యము చేసినా భారీ మూల్యము చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు గ్రామస్థులు నీళ్ళు, పారిశుద్ధము, అభివృద్ధి ల గురించి అడగకుండా కేవలము కోతుల భాద నుండి విముక్తి కలిగించమని అడిగినారంటే వారి ఇబ్బందులు కష్టాలు ఏ విధముగా ఉన్నాయో అర్థము చేసుకోవచ్చున్నారు. వాటి బాధ నుండి విముక్తి కలిగిస్తానని హామి ఇచ్చిన వారికే ఓటు వేసి గెలిపించారని తెలుస్తోంది. సర్పంచులుగా గెలిచి ఇచ్చిన మాటకు కట్టుబడి, లక్షల రూపాయలు వెచ్చించి దూర ప్రాంతాలకు తరలించారని కూడా తెలుస్తుంది. కాని అది తాత్కాలిక ఉపశమనమే కాని శాశ్వత పరిష్కారము కాదని, ఇటు పాలకులకు ఆర్థిక నష్టమే తప్ప ఏ మాత్రము ప్రయోజనము లేకుండా పోతుందన్నారు. అదుపు లేకుండా వాటి సంఖ్యను అపరిమితముగా పెంచుకుంటూ పోయి మన ఆహార ప్రగతి. ఆర్థిక ప్రగతి కి పెద్ద గుది బండలుగా మారిపోన్నాయని, మానవ మనుగడ, ఉనికి ప్రశ్నార్ధకము అయ్యే పరిస్థితి కళ్ళ ముందు కనబడుతుందన్నారు . ఏ మాత్రము ఆలస్యము చేయకుండా స్పందించాల్సిన సమయము ఆసన్నమైనదని లేకపోతే భవిష్యత్తులో ఎన్నో పెను సవాళ్లను ఎదుర్కోవాల్సి రావచ్చున్నారు..

గత పది సంవత్సరాలుగా ప్రజాసేవకుడిగా, ప్రజల మనిషి గా ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ఒక వరముగా భావించే సహృదయునిగా పేరు తెచ్చుకుంటూ ప్రజల హృదయాలలో గొప్ప నాయకునిగా ప్రత్యేక గుర్తింపు పొందిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఈ కోతుల బెడదకు శాశ్వత పరిష్కారమయిన 'సంతాన నియంత్రణ దవాఖాన' ను యాదాద్రిభువనగిరి జిల్లాలో ఏర్పాటు చేసి ఈ సామాజిక సమస్యను పరిష్కరించాలని కోరుతున్నట్లు చెప్పారు.

# తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు బోరింగులను బోరు రిపేర్ చేసిన సర్పంచ్ నాగలక్ష్మి

**నూతనకల్.. మార్చి 29 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ ఆదివారం కీలక చర్యలు చేపట్టారు. గ్రామంలో పలుచోట్ల పాడైపోయిన బోర్ మోటార్లను బోరింగులను మరమ్మతు చేయించి, మళ్లీ వినియోగంలోకి తీసుకువచ్చారు. ఇటీవల కాలంలో వేసవి తీవ్రత పెరగడంతో తాగునీటి కొరత ఎక్కువైంది.



దీనిపై స్పందించిన సర్పంచ్, గ్రామంలోని సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలించి, పనికిరాని బోరు మోటర్లు. బోరింగులను గుర్తించారు. వెంటనే సిబ్బందితో మరమ్మతు చేపట్టించారు. ఈ చర్యలతో గ్రామ ప్రజలకు తాగునీటి సరఫరా మెరుగు పడడంతో స్థానికులు సర్పంచ్ తీసుకున్న చర్యలను అభినందిస్తూ, సమస్యను త్వరగా పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధి కోసం మరిన్ని చర్యలు తీసుకుంటామని సర్పంచ్ హామీ ఇచ్చారు.

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఎన్టీఆర్ పార్క్ లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షులు గాజుల వెంకన్న పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ పేద,బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఎన్టీఆర్ స్థాపించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు.పార్టీ పెట్టిన కొద్ది నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిన పార్టీ టీడీపీ అన్నారు.సంక్షేమ పథకాల అమలుకు ఎన్టీఆర్ ఆద్యుడని కొనియాడారు.ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఎన్టీఆర్ రాజకీయాల్లోనే కాకుండా సినిమా రంగంలో కూడా ఎనలేని కీర్తి సాధించారని పేర్కొన్నారు.ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ చివ్వెంల మండల అధ్యక్షులు ధరావత్ వెంకన్న,కార్యదర్శి శిగ వెంకన్న,సూర్యాపేట మండల అధ్యక్షులు నకిరికంటి ఉపేందర్, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు శెట్టిపల్లి సైదులు,నాయకులు ఏర్పుల లింగయ్య,బాణాల హరి,పోలోజు రామాచారి,నర్సింగ్ నాగయ్య,గోవిందాచారి, మామిడి వెంకటయ్య, సైదేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా ఉప్పలమ్మ అమ్మవారి వేడుకలు

### పైలాన్ కాలనీ ఆలయంలో ప్రత్యేక పూజలు

### భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు





**నాగార్జునసాగర్,మార్చి 29 ప్రజా జ్యోతి**

నాగార్జునసాగర్ పట్టణంలో స్థానిక పోలీసు యంత్రాంగం ప్రత్యేకంగా నిర్వహించిన ఉప్పలమ్మ అమ్మవారి వారోత్సవాలు ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరితంగా జరిగాయి.పైలాన్ కాలనీ పాత పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలయం వద్ద నిర్వహించిన ఈ వేడుకలకు విశేష స్పందన లభించింది.నాగార్జునసాగర్ సర్కిల్ సీఐ శ్రీను నాయక్,ఎస్ఐ ముత్తయ్య అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,శాంతిభద్రతలు సజావుగా సాగాలని కోరుకుంటూ పూజలు నిర్వహించినట్లు వారు తెలిపారు స్థానిక సీఐ,ఎస్ఐల ఆహ్వానం మేరకు పట్టణ విలేకరుల బృందం ఆలయాన్ని సందర్శించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. విలేకరులు ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు,ఈ కార్యక్రమం ఏఎస్ఐ గురునాథం,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# మరణీంచిన 3 నిరుపేద కుటుంబాలకు ఇంజ నర్సయ్య పౌండషన్ సహాయం.

రాజాపేట, మార్చి 29(ప్రజా జ్యోతి )రాజపేట మండలం కాల్వపల్లి గ్రామంలోని వట్టిపల్లి రాములమ్మ,గుండేటీ సుభద్ర, బిల్ల లావణ్యలు మరణించగా ఆ నిరుపేద కుటుంబాలకు ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇంజ నరేష్ ఆర్థిక సహాయశీ అందజేశారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నుండి వచ్చే బియ్యాన్ని కూడా అందజేస్తామని హామీ ఇచ్చారు వారి కుటుంబ పరిస్థితులు ఎమ్మెల్యే కి వివరిస్తామని ఆర్థికంగా అండగా ఉంటామని జిల్లా కార్యదర్శి



వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ,ఉప సర్పంచ్ ,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు సభ్యులు పాలకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పద్మశాలి సంఘం, కురుమ సంఘం, రజక సంఘం, గౌరవ పెద్దలు సభ్యులు పాల్గొన్నారు

# పిల్లాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 29 (ప్రజాజ్యోతి)**

మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందిరమ్మ ఇల్లు యజమానులు గ్రామ సర్పంచ్ పెరుమండ్ల మహాలక్ష్మి దానయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా నాయకులు, మాజీ డిసిసి ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు గోడిసె నాగభూషణం గౌడ్, ఉపాధ్యక్షులు లింగాల మల్లేష్, కాగు ఆంజనేయులు, కళ్లెం పృథ్వి రెడ్డి, పన్నీరు అంజయ్య, మెట్టు రామ్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని కలిసిన ఎల్లంబావి సర్పంచ్



**చౌటుప్పల్, మర్చి 29 ( ప్రజా జ్యోతి ):**

భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎల్లంబావి గ్రామ సర్పంచ్ గంజి వనజ కృష్ణ ఆదివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీని శాలువాతో ఘనంగా సన్మానించి, గ్రామ సమస్యలపై చర్చించారు. ?గ్రామంలో నెలకొన్న పలు మౌలిక సదుపాయాల కొరత, అభివృద్ధి పనులకు నిధుల మంజూరు వంటి అంశాలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందిస్తూ, గ్రామ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంది రవికాంత్ రెడ్డి, బడుగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):మొబైల్ షాపు యజమానులు కంపెనీ బ్రాండ్లను విక్రయించడం ద్వారా అమ్మకాలు పెంచుకోవాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు.ఆదివారం ది సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ నూతన కార్యాలయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009లో సూర్యాపేట మొబైల్ షాప్స్ అసోసియేషన్ ఏర్పడినప్పుడు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతులు మీదుగా మొదటగా కార్యాలయాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు.నేడు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా మొబైల్ షాప్ యజమానులు సేవలను అందించాలని అన్నారు.కస్టమర్లకు నాణ్యతతో కూడిన సేవలు అందించాలని అన్నారు.మొబైల్ యాక్సెసరీస్ అమ్మకాలు పెంచుకోవాలని పేర్కొన్నారు.దాదాపు 400 మంది సబ్యులు సూర్యాపేట పట్టణ మొబైల్ షాప్స్ అసోసియేషన్ లో సభ్యులుగా ఉండటం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, నాయకులు మొరిశెట్టి లక్షాది అసోసియేషన్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ పాషా , ప్రధాన కార్యదర్శి నర్సింగ్ సూరి, కోశాధికారి మాడుగుల జయ ప్రసాద్, బెలిదే ముకుందం, యర్రమల్ల ప్రసాద్, బండి శ్రీనివాస్, బత్తుల శశిధర్, ఉప్పల శ్రవణ్ కుమార్, జాలగిరి ప్రసాద్, రమేష్ రెడ్డి, నరేష్,మీరా,చల్లా శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిగూడెం గ్రామ శాఖ కుమార్ల సంఘం అధ్యక్షుని ఎన్నిక

**నార్కట్ పల్లి, మార్చి 29 ( ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని రెడ్డిగూడెం గ్రామ శాఖ సమావేశం జిల్లా పరిషత్ హైస్కూల్ లో గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డుపల్లి సత్తయ్య, ఉపాధ్యక్షులుగా బొడ్డుపల్లి నరేష్, బొడ్డుపల్లి శంకరయ్య, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి హుస్సేన్, కోశాధికారిగా బొడ్డుపల్లి స్వామి, కార్యదర్శులుగా రాచకొండ చంద్రశేఖర్, బొడ్డుపల్లి కృష్ణ, సహాయ కార్యదర్శిగా బొడ్డుపల్లి రాములు బొడ్డుపల్లి వెంకన్న, బొడ్డుపల్లి శ్రీనివాస్, తహసిల్దార్ బొట్టుపల్లి రామలింగయ్య, బొడ్డుపల్లి లింగయ్య ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ రాధారపు బిక్షపతి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర కుమ్మర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయంతి రావు గారి నాయకత్వంలో రాష్ట్రంలో మూడు జిల్లాల్లో జిల్లా కమిటీలు, మండల కమిటీలు, గ్రామ కమిటీలు కలిగి ఉండి కుమ్మర్ల హక్కుల కోసం ప్రతిష్ట పనిచేస్తుందని అన్నారు. కుమ్మర్లందరూ ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని ఆయన కోరారు.



# రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన..ఎస్సై నాగరాజు..

**నూతనకల్.. మార్చి 29 (ప్రజా జ్యోతి):**

మండల కేంద్రంలో ఆదివారం రోడ్డు భద్రత పై ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో వాహనదారులకు, ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సామాజిక అంశాలు, అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, సైబర్ మోసాల నివారణ, డ్రగ్స్, గంజాయి నిర్మూలన,సామాజిక భద్రత, పౌరుల బాధ్యతల పట్ల అవగాహన కల్పించారు. ఎస్ఐ మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో నియమ నిబంధన పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వాహనాలపై పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ప్రయాణికులను రవాణా చేయడం వల్ల వాహనం అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు.పిల్లలకు వాహనాలు ఇవ్వడం ప్రమాదమని పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే అవగాహన లోపంతో వేగంగా వాహనాలను నడపడం వలన ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాలకు గురి చేస్తారని తెలిపారు.పెద్ద వాహనదారులు ప్రయాణ సమయంలో జంక్షన్లు, ప్రమాదాల స్థలాలు, గ్రామీణ రోడ్ల వద్ద అప్రమత్తంగా వాహనాలు నడపాలని అన్నారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలలో ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చునని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 30న.. తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మహాధర్నా

## రాచకొండలో రిజర్వాయర్ నిర్మించాలని డిమాండ్

## రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిపిఐ నేతల పిలుపు



**సంస్థాన్ నారాయణపురం,**

మార్చి 29, (ప్రజాజ్యోతి) : రాచకొండలో రిజర్వాయర్ నిర్మాణం కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 30న సంస్థాన్ నారాయణపురం తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన మహా ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చలగోని గాలయ్య యాదవ్ కోరారు. గత రెండు రోజులుగా మండల వ్యాప్తంగా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని, రాచకొండలో రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఐ పార్టీ విస్తృత ప్రచారం చేపట్టింది. 30 న సంస్థాన్ నారాయణపురం మండల తహసీల్దార్ కార్యాలయం ముందు రైతులు ఆధ్వర్యంలో భారీ ధర్నాలు చేపట్టినట్లు తెలిపారు. శివన్న గూడెం ప్రాజెక్టు వద్ద లిఫ్టును ఏర్పాటు చేసి రాచకొండలో రిజర్వాయర్ నింపాలని డిమాండ్ చేశారు. ఆ రిజర్వాయర్ ద్వారానే సంస్థాన్ నారాయణపురం చౌటుప్పల్ మండలాల్లోని చెరువుల్లోకి కృష్ణా జలాలను నింపి సాగునీరు ఇవ్వాలన్నారు. అసెంబ్లీ సమావేశాలలోనే రాచకొండ రిజర్వాయర్ ను మంజూరు చేసి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కురిమిద్ద శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, నాయకులు పల్లె మల్లారెడ్డి, జగన్, గణేష్ ,ఈద మల్లయ్య ,సింగపంగ రమేష్, ఎర్రోళ్ల లింగస్వామి, గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ది స్పేస్ హైస్కూల్ పదవ వార్షికోత్సవ వేడుకలు

## అలరించిన రోబో స్ట్రోమ్

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 29(ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల ది స్పేస్ హైస్కూల్ 10వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన రోబో స్ట్రోమ్ అల్టిమేట్ స్టూడెంట్ రోబో ఎక్స్ పో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా



హాజరైన డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి,డాక్టర్ ప్రజ్ఞారెడ్డి మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక యుగంలో విద్యార్థులు చదువుతోపాటు టెక్నికల్ అంశాలపై కూడా పట్టు సాధించాలన్నారు. విద్య ద్వారా ఉన్నత స్థాయికి చేరవచ్చని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం ది స్పేస్ హై స్కూల్ కరస్పాండెంట్ జె. వనిల్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్ చాలా అవసరమని అన్నారు. తమ పాఠశాల విద్యార్థులకు టెక్నికల్ స్కిల్స్ ను అందించాలనే ఆలోచనలకు విద్యార్థుల ఉత్సాహం,తల్లిదండ్రుల ప్రోత్సాహం అభినందనీయమని అన్నారు. విద్యార్థులు తాము నేర్చుకున్న టెక్నికల్ అంశాలచే ఏర్పాటు చేసిన రోబో స్ట్రోమ్ కు మంచి ఆదరణ లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలతా దేవి, చైర్మన్ మురళీ మనోహర్ రెడ్డి,వివిధ పాఠశాలల యాజమాన్యాలు ,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా రథోత్సవ కార్యక్రమం..

## హాజరైన నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



**నల్లగొండ టౌన్ మార్చి 29 (ప్రజా జ్యోతి )**

నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి వేడుకలలో భాగంగా ఆదివారం రాత్రి రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ దేవాలయంలో సీతారామచంద్ర స్వామిని దర్శించుకున్న అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. రథోత్సవం దేవాలయం నుంచి రామగిరి మీదుగా పట్టణంలోని పలు పురవీధులకుండా కొనసాగింది. రథోత్సవాన్ని తిలకించడానికి పట్టణ ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక వార్డు కార్పొరేటర్ యామ కవితా దయాకర్, గుమ్మల జానకి మోహన్ రెడ్డి, అబ్బ గోని కవిత రమేష్ గౌడ్ ,రేగట్టే లింగస్వామి అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌తో తెలుగుజాతికి ప్రపంచ గుర్తింపు

గరిడేపల్లి,మార్చి 29 (ప్రజా జ్యోతి):

ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన మహానుభావుడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) అని టిడిపి మండల అధ్యక్షుడు కీసరి నాగయ్య పేర్కొన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా నాగయ్య మాట్లాడుతూ,దేశ రాజకీయాల్లో నూతన దిశను చూపించి తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి చేర్చిన నాయకుడు ఎన్టీఆర్ మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపనతోనే బడుగు,బలహీన వర్గాలకు రాజకీయంగా,సామాజికంగా తగిన గుర్తింపు లభించిందని ఆయన తెలిపారు. దేశంలో సంక్షేమ పథకాలకు పునాది వేసిన పార్టీ కూడా తెలుగుదేశమేనని స్పష్టం చేశారు. ఎన్టీఆర్ ఆశయ సాధనలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగుజాతిని అగ్రస్థానంలో నిలిపే దిశగా కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. టీడీపీ పార్టీ 44 సంవత్సరాలు పూర్తి చేసుకుందన్నాం ు. ఈ కార్యక్రమంలో టిడిపి మైనారిటీ సెల్ నాయకులు షేక్ మస్తాన్, పాతకోటి లింగారెడ్డి, పశ్య సీతారామరెడ్డి,మిడసన మెట్ల వీరయ్య,శ్రీను,పాండు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల హామీలు నెరవేర్చాలి

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు దుగ్యాల రవీందర్ రావు

**తుంగతుర్తి, మార్చి 29,(ప్రజా జ్యోతి):**

తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సందర్భంగా మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారులు దుగ్యాల రవీందర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అయిన విలేకరులతో మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో లో పేర్కొన్న విధంగా ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు, ఉద్యమకారులను స్వాతంత్ర సమరయోధులు గా గుర్తించి రూ. 25 వేల పెన్షన్ గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వచ్చి రెండున్నర ఏండ్లు పూర్తవుతున్నప్పటికీ ఉద్యమకారుల విషయంలో ఎలాంటి స్పందన లేకపోవడంతో అసెంబ్లీ ముట్టడికి పూనుకున్నట్లు తెలిపారు. అది గమనించిన పోలీసులు ఉద్యమకారులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో పెట్టడాన్నీ తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రతిపక్ష నాయకులు, ప్రజాస్వామీకులు సైతం ఖండించడమే కాకుండా ప్రజా ప్రతినిధులు అసెంబ్లీలో చర్చించి ప్రభుత్వమే ఇచ్చిన ఉద్యమకారుల డిమాండ్లను నెరవేర్చే వరకు కృషి చేయాలని కోరారు.



# నల్గొండ మహా నగర అభివృద్ధికి 281.46 కోట్లు బడ్జెట్

## మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ మార్చి 29 (ప్రజా జ్యోతి)

నల్గొండ నగర అభివృద్ధికి బంగారు బాటలు వేస్తున్న మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మరోసారి తన దూరదృష్టిని నిరూపించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన భారీ రూ. 281.46 కోట్ల బడ్జెట్ను ప్రవేశపెట్టి, నగరానికి అభివృద్ధి దిశగా స్పష్టమైన మార్గరేఖను రూపొందించారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ తొలి బడ్జెట్ 281.46 కోట్ల రూపాయలతో మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టడంతో బడ్జెట్ సమావేశంలో కార్పొరేటర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆదివారం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ హాల్ లో సమావేశం మేయర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ బడ్జెట్ లో పన్నుల రాబడి ద్వారా 30.24 కోట్లు,పన్నేతర రాబడి ద్వారా 27.37 కోట్లు, అసైన్డ్ ద్వారా 12 కోట్లు, గత సంవత్సరం మిగులు బడ్జెట్ 9.32 కోట్ల రూపాయలు కాగా ఉద్యోగుల జీతభత్యాలు 20 కోట్లు 26 లక్షలు, పారిశుధ్య నిర్వహణకు 5.75 కోట్లు, విద్యుత్ బిల్లులకు 7.2 కోట్లు, హరితహారం కార్యక్రమాలకు 6.97 కోట్లు కేటాయించారు. ఖర్చుల కింద 40 కోట్లు, పరిపాలన ఇతర నిర్వహణ ఖర్చులకు 9.85 కోట్లు కేటాయించారు. విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలు, బలహీన వర్గాలు మైనార్టీలు నివసించే ప్రాంతాలు అదేవిధంగా మురికివాడల మౌలిక వసతుల కోసం 6.49 కోట్లు కేటాయించారు. పార్కులు,వైకుంఠధామాలు, మరుగుదొడ్లు ఇతర అభివృద్ధికి 2.35 కోట్లు కేటాయించారు. వివిధ డివిజన్లో అభివృద్ధి పనుల నిమిత్తం 18.45 కోట్లు తో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ఇతర పథకాల రూపంలో వచ్చే 203 కోట్ల రూపాయలతో అంచనా వ్యాయామంతో 281.46 కోట్లతో కార్పొరేషన్ బడ్జెట్ను ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నల్గొండ నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపొందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకు ఈ బడ్జెట్ కూడా దోహదపడుతుందని తెలిపారు. నల్గొండ పట్టణంలో రాజకీయాలకి అతీతంగా అన్ని డివిజన్లను సర్వతో ముఖాభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. నల్గొండ నగరంలోని ఇందిరమ్మ విగ్రహం నుండి సవార్క నగర్ రామగిరి క్లాక్ టవర్ మీదుగా డీఈఓ కార్యాలయం వరకు 14.45 కోట్ల రూపాయలతో రోడ్డు విస్తరణ పనులకు ఆమోదం రావడం శుభ పరిణామం అని తెలిపారు. అంతేకాకుండా మున్సిపల్ కార్పొరేషన్ కు హడ్కో హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఒప్పందం చేయడం జరిగిందని ఈ ఒప్పందం ద్వారా నిధులను సేకరించి పెద్ద ఎత్తున మౌలిక వసతుల కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 15వ డివిజన్ కార్పొరేటర్ దొడ్డి రమేష్ మాట్లాడుతూ చర్లపల్లి గ్రామంలో హిందూ స్మశాన వాటికలో సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు. సబ్ స్టేషన్ పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. సర్వీస్ రోడ్డు నిర్మాణం కోసం గుంతలు తీయడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వెంటనే దాన్ని పూర్తి చేయాలని తెలిపారు. 24 వ వార్డు కార్పొరేటర్ గోపగాని స్వాతి మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ లో జరిగిన కొన్ని అవకతవకలను పునర్వరచిన చేయాలని సూచించారు. 10వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు మాట్లాడుతూ డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు అస్తవ్యస్తంగా నడుస్తున్నాయని కాంట్రాక్టర్ ఎక్కడ ఉన్నాడో తెలియడం లేదని వెంటనే పనులు పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అమీర్ ఆలీ, కమిషనర్ బచ్చలకూరి శరత్చంద్ర,కార్పొరేటర్లు పెరిక యాదయ్య,పేర్ల మల్లేశ్వరి అశోక్, రత్నవరం తారకమ్మ శ్రీనివాస్, ఎండి ఇబ్రహీం, ఇటికాల మంగమ్మ శ్రీనివాస్, రేగటి అండాలు లింగస్వామి, దాసరిసాయికుమార్,ఆలకుంట్ల ఝాన్సీ నారతం రాజు, కేసాని వేణుగోపాల్ రెడ్డి, బొడ్డుపల్లి లక్ష్మి, యామ కవిత దయాకర్,పున్న జ్ఞానేశ్వరి గణేష్, బొజ్జ శంకర్ తదితరులు ఉన్నారు.







# అమెరికాకు భారీ ఎదురుదెబ్బ.. అవాక్స్ విమానం ధ్వంసం

ఇంటర్నెట్ డెస్క్:

ఇరాన్ మిసైల్ దాడుల్లో ఇటీవల అమెరికాకు చెందిన కీలక నిఘా విమానం ఒకటి ధ్వంసమైనట్టు వార్తలు వెలువడ్డాయి. మార్చి 27న సౌదీలోని ప్రిన్స్ సుల్తాన్ వైమానిక స్థావరంపై ఇరాన్ జరిపిన దాడిలో ఈ-3 సెంట్రీ ఎయిర్బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ (అవాక్స్) అనే నిఘా విమానం ధ్వంసమైనట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు సంబంధించిన చిత్రాలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి

### ఏమిటీ అవాక్స్ విమానం?

గగనతలంలో శత్రుదేశ విమానాలు, మిసైల్స్ వంటి వాటిపై నిఘా పెట్టేందుకు ఈ విమానం ఉపయోగపడుతుంది. 1970ల్లో అమెరికా దీన్ని అభివృద్ధి చేసింది. ఈ విమానం దాదాపు 250 మైళ్ల వరకూ రాడార్ కవరేజీని ఇస్తుంది. కేవలం నిఘా విమానంగానే కాకుండా ఇది కమాండ్ కంట్రోల్ సెంటర్ కూడా పనిచేస్తుందని రక్షణ రంగ నిపుణులు చెబుతున్నారు. ఒక్కో విమానం ఖరీదు దాదాపు 700 మిలియన్ డాలర్ల వరకూ ఉంటుందని సమాచారం. ఇరాన్ జరిపిన తాజా దాడిలో అవాక్స్తో పాటు పలు కేసీ-135 ఏరియల్ రీఫ్యూలింగ్ టాంకర్లు కూడా దెబ్బతిన్నట్టు సమాచారం. ఈ విమానాల సాయంతో యుద్ధ విమానాలకు గాల్లో ఉండగానే ఇంధనాన్ని నింపుతారు. అవాక్స్ విమానం ధ్వంసం కావడంతో అమెరికా మిలిటరీ చర్యల మధ్య సమన్వయంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. గగనతల దాడులు చేయడం, శత్రుదేశ మిసైల్స్ను సమర్థవంతంగా ట్రాక్ చేయడంలో సవాళ్లు ఎదురుకావచ్చని అంటున్నారు. ఇక కొత్త అవాక్స్ విమానాన్ని సిద్ధం చేయడం కూడా అమెరికాకు కాస్త ఆలస్యమయ్యే చాన్స్ ఉందని అంటున్నారు.

# సీఎం రేవంత్ రెడ్డితో మేనకా గాంధీ బృందం భేటీ..

### ఏఏ అంశాలపై చర్చించారంటే..

హైదరాబాద్:

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కేంద్ర మాజీ మంత్రి మేనకా గాంధీ బృందం భేటీ అయ్యింది. రాష్ట్రంలో వీధికుక్కల నిర్వహణ, గోసంరక్షణ వంటి అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ట్రై మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని మున్సిపాలిటీల పరిధిలో వీధికుక్కల నిర్వహణ, గోసంరక్షణ చర్యలను మేనకా గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి, అధికారులు వివరించారు. మున్సిపాలిటీల పరిధిలో వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు